రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం



నల్లలింగాయపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



పులివెందులలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



వేములలో వలంటీర్లకు కిట్లను పంపిణీ చేస్తున్న మండల ఇన్‌చార్జి

కమలాపురం : చిత్తశుద్ధితో రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం నల్లలింగాయపల్లెలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామం నడిబొడ్డున ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. నల్లలింగాయపల్లి సచివాలయం పరిధిలో రూ.18 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. వాటితో పాటు అభివృద్ధి పనులు చేశామన్నారు. తురకపల్లెకు రోడ్డు ఎప్పుడూ ఏవరూ వేయలేదని, కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాకే వేశామన్నారు. సీఎం జగనన్నకు ఎలాంటి అనుభవం లేదని, కేవలం చిత్తశుద్ధి మాత్రమే ఉందన్నారు. మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీఎస్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్సీ పుల్లారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రారెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, టౌన్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ పథకాల ప్రదాతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక భాకరాపురంలోని సచివాలయం, రాజీవ్ కాలనీలోని సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ఆయన ప్రారంభించారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రుక్మిణీదేవి, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, లిడ్‌క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ఒకటవ సచివాలయంలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఒకటవ సచివాలయం పరిధిలో రూ. 26.53 కోట్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. హజ్‌హౌస్ రాష్ట్ర కమిటీ డైరెక్టర్ మునీర్ బాషా, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు నసీం బాషా, బికారి, ఆదినారాయణ, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక సచివాలయం వద్ద నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలో రూ.49.60 కోట్లు అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ఆయన ఆవిష్కరించారు. కుటుంబాల వివరాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, సర్పంచ్ రామాంజనమ్మ, జేసీఎస్ కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : లోమడ గ్రామ సచివాలయంలో జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజబాబుల ఆధ్వర్యంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, ప్రసాద్ యాదవ్, రా జా, మల్లికార్జునరెడ్డి, ఓబుళరెడ్డి, జయచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, జగన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : పెద్దకుడాల గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి పాల్గొని మాట్లాడారు. పెద్దకుడాల సచివాలయ పరిధిలో పెద్దకుడాల, చిన్నకుడాల, రామట్లపల్లె, అక్కులగారిపల్లె, తేర్నాంపల్లె, దొండ్లవాగు గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ. 22.31కోట్లు, పరోక్షంగా అభివృద్ధి పనులకు రూ. 8.46కోట్లు అందించామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ చంద్రశేఖరరెడ్డి, మండల కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ప్రతికు టుంభానికి లబ్ధి చేకూరుస్తున్నందునే మన రాష్ట్రానికి మళ్లీ సీఎం జగనన్నే కావాలని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. చక్రాయపేటలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ మాధవీబాల కృష్ణ, జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ హర్షాద్, ఎంపీటీసీ లీలావతి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, ఎంపీడీవో శి వారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌లాదం పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని దిగువపల్లె గ్రామ సచివాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. దిగువపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 22 కోట్ల 84 లక్షల రూపాయలను అందచేశారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి వైఎస్‌ఆర్‌సీపీ జండాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సచివాలయ జేఏసీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సర్పంచ్ లు ఓబుల్‌రెడ్డి, కుళాయప్ప, మాజీ సర్పంచ్‌లు హరి కేశవ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో కేఆర్ఎమ్ ప్రసాద్, తహశీల్దార్ శంకర్‌రావు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, మాజీ ఎంపీపీ అనూరాధలు పిలుపునిచ్చారు. నందిమండలం-1 సచివాలయంలో బుధవారం ఏపీ సీఎం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీలు సురేష్, మాధవిలత, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని బూచుపల్లె సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రకు జగన్‌నే ఎందుకు కావాలి కార్యక్రమంలో శాప్ రాష్ట్ర డైరెక్టర్, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎంగా చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచ్‌లు చెన్నకేశవ, వెంకట్రామిరెడ్డి, గురుమోహన్‌రెడ్డి, గృహసారథుల కన్వీనర్ రజినికాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని మూడు, నాలుగు వార్డుల్లో నిర్వహించిన జగనన్నే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పాల్గొని మాట్లాడారు. సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్‌డీబీటీ కింద రూ. 35.97 కోట్లు ప్రజల ఖాతాలలో జమ చేశారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, బీసీ నాయకుడు చంద్రమౌళి, కౌన్సిలర్ పోచిరెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని పి.బొమ్మేపల్లిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మండల ఎంపీపీ గుద్దేటి హరిత పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక 9వ వార్డు సచివాయలంలోని నడివూరులో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలో సుమారు రూ. 11.86 కోట్ల మేరకు లబ్దిదారులు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందారన్నారు. మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీఈశ్వరీ, శివప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే కలమల్ల గ్రామ పంచాయతీ 1లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పాల్గొని మాట్లాడారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుందామని సచివాలయ మండల కన్వీనర్ గ్యాస్ శివారెడ్డి పిలుపునిచ్చారు. ఏపీకీ ఎందుకు జగన్ కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పెద్దపసుపుల-2 సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కటరమణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజనేయులు రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల సూచిక బోర్డులను వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ ప్రారంభించారు.

క్లుప్తంగా

అచ్చివెల్లిలో కులగణన సర్వే ప్రారంభం

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని అచ్చివెల్లి గ్రామంలో బుధవారం కులగణన సర్వేని తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో అణగారిన వర్గాల వారికి సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆరోగ్య, విద్యా ఫలాలు అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ కులంలో ఎంతశాతం జనాభా ఉంది నిర్ధారణ కోసం జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలు ప్రవేశపెట్టేందుకు కుల గణన సర్వే చేపట్టినట్లు వారు తెలిపారు. సర్పంచ్ వీర లక్ష్మిదేవి, ఎంపీటీసీ బాంధవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొలతల కార్తీక మాసం గోడ పత్రాల ఆవిష్కరణ



పొలతల కార్తీక మాస గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : పొలతల శైవ క్షేత్రంలో ప్రారంభమైన కార్తీకమాసంకు సంబంధించిన గోడ పత్రాలను బుధవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డిలు ఆవిష్కరించారు. ఈనెల 20వ తేదీ నుంచి మొదలైయ్యే మొదటి కార్తీక సోమవారం నుంచి డిసెంబర్ నెల11వ తేదీ నాల్గవ సోమవారం వరకు క్షేత్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే దేవాదాయశాఖ అధికారులకు సూచించారు. ఆలయ చైర్మన్ నాగమల్లారెడ్డి, ఈఓ శ్రీనువాసులు, నాయకులు పాల్గొన్నారు.

న్యాక్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

పులివెందుల రూరల్ : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడాప్ సహకారంతో నేషనల్ అకాడమి కన్‌స్ట్రక్షన్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ యువతకు స్కిల్ కళాశాల ద్వారా సర్వేయర్, ఫీల్డ్ ఇంజనీర్, సోలార్ పీవీ ఇంజనీర్, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. అలాగే ఇంటర్, ఐటీఐ, డిప్లమో చదివిన అభ్యర్థులు కూడా న్యాక్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. 120 రోజులపాటు శిక్షణ ఇచ్చి ఆ సమయంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తి యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 998 5142155, 9000517637 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టండి



అరటి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త సుశీల

పులివెందుల రూరల్ : అరటి పంటలు సాగు చేసే రైతులు శీతాకాలంలో సిగటోకా, ఆకు మచ్చ తెగుళ్లు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని వాటిని అరికట్టేందుకు అధికారులు చెప్పే నివారణా చర్యలు, సూచనలు, సలహాలు పాటించాలని అరటి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త సుశీల తెలిపారు. బుధవారం పులివెందుల, లింగాల మండలాల్లోని అరటి పంటలను ఆమె పరిశీలించి మాట్లాడారు. శీతాకాలంలో అరటి ఆకులపై సిగటోకా, ఆకు మచ్చ తెగుళ్ల వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఆకులపై చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడుతాయని.. రాను రాను అవి పెద్దవై బూడిద రంగులో ఉంటాయన్నారు. గెలలు వేసిన తర్వాత తెగుళ్ల తీవ్రత ఎక్కువై నష్టం వచ్చే అవకాశం ఉందన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ముద్దనూరు : మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. మంగపట్నం గ్రామానికి చెందిన రూ.1.70 లక్షలు, చిన్నదుద్యాలకు చెందిన రూ.రుక్మిణీదేవికి రూ.1.30 లక్షలు, యామవరంకు చెందిన ప్రశాంతికి రూ.45వేలు, ముద్దనూరుకు చెందిన లక్ష్మీదేవికి రూ.1.10 లక్షలు చెక్కులను మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కొర్రపాడు సచివాలయంలో ఆయన ఏపీకి ఎందుకు జగనే కావాలి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పుష్పలత, ఓబుళాపురం సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

రేపటినుంచి ప్రారంభోత్సవాలు

చింతకొమ్మదిన్నె : బయనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని 17వతేదీ నుంచి ప్రారంభోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తిరుమలశెట్టి మహేష్ తెలిపారు. ఈ మహోత్సవాలకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీర్వాదాలను తీసుకోవాలని కోరారు.

మెరుగైన విద్యుత్ సేవలు



మాట్లాడుతున్న జిల్లా విద్యుత్ శాఖ అధికారి, సూపరింటెండెంట్ అధికారి ఎస్.రమణ

వేంపల్లె : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ తెలిపారు. అనంతరం విద్యుత్ సమస్యలు పరిష్కారంపై మొదట వేంపల్లెలోని లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్లను, సబ్‌స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించి తగిన సూచనలు చేశారు. అనంతరం వేంపల్లెలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు 11 సబ్‌స్టేషన్లతో వేంపల్లెను వేంపల్లె టౌన్ మరియు రూరల్, రెండు విద్యుత్ కార్యాలయాలుగా విభజించామన్నారు. లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు విధిగా పరిశీలించి ముందస్తు మరమ్మతులు చేసుకుని నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. అనంతరం పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల, చక్రాయపేట, వేంపల్లె మండల క్షేత్రస్థాయి అధికారులతో వేంపల్లెలోని మధురెడ్డి ఫంక్షన్ హాలులో ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీలో కొత్త విద్యుత్ సర్వీసులు యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని, వారి నుండి విద్యుత్‌కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పులివెందుల ఏఈ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీకాంత్, సుధాకర్‌రెడ్డి, గురుమోహన్‌రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, ఏఈలు, జేఈలు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాలొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

పులివెందుల టౌన్ : స్థానిక పులివెందుల శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో అహోబిలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని పుస్తకాలను చూసి చదివారు.

సింహాద్రిపురం : సింహాద్రిపురం, కోవరంగుంటపల్లె గ్రంథాలయాలలో బుధవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారులు శేఖర్, గంగాదేవిలు పుస్తక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీతి కథలు, రామాయణం, మహా భాగవతం, మహాభారతం, దేశ నాయకుల పుస్తకాలను చూసి చదివారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

వేముల : పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులలో విజ్ఞానం పెరుగుతుందని జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి తెలిపారు. బుధవారం వేములలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాలలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, గ్రంథాలయ అధికారి గంగాధర, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దానగుణం అలవరచుకోవాలి



పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎంఈఓలు

కమలాపురం : విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు దానగుణం అలవరచుకోవాలని కమలాపురం, వీఎన్‌పల్లె ఎంఈఓలు సుభాషిణి, జాఫర్ సాదిక్ తెలిపారు. బుధవారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో షిర్డీసాయి రైస్ మిల్ అధినేత మీగడ రామసుబ్బారెడ్డి తన కుమార్తె యోగితారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వితరణ చేసిన దుస్తులను 250 మంది విద్యార్థినులకు వారు అందజేశారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ జాషువ పీటర్ ఇద్దరు కుమార్తెల పేరిట రూ.20వేల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన చెక్కులను అందజేసి అన్నదానం చేశారు.

తప్పులు లేని ఓటరు జాబితా ఉండాలి



మాట్లాడుతున్న ఆర్‌ఓ చంద్రమోహన్

కమలాపురం : 2024 ఎన్నికల కోసం తప్పులులేని ఓటరు జాబితా సిద్ధం చేస్తామని, అందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరి రివిజన్‌పై రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటికే ఫాం-6, 7, 8 దరఖాస్తులు 7465 వచ్చాయన్నారు. ఇందులో ఒక పీఎస్ నుంచి మరో పీఎస్‌కు, ఒక మండలం నుంచి మరో మండలానికి, అలాగే మరో నియోజకవర్గానికి మార్పు చేయడానికి 6800 దరఖాస్తులు ఉన్నాయన్నారు. వాటన్నింటిని పరిశీలించి తగిన విధంగా మార్పు చేస్తామన్నారు. అలాగే డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహిస్తామని, ఓటర్లు ఈ క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, టీడీపీ, బీజేపీ నాయకులు, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి

లింగాల : విద్యార్థులు క్రమశిక్షణతోనే చదువులో రాణిస్తారని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. బుధవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కోమన్నూతల పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం గంగశేఖర్ అధ్యక్షతన పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, పేకాట, మద్యపానం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. అండ్రాయిడ్ ఫోన్లలో వచ్చే పబ్జీ గేమ్, ఫ్రీ ఫైర్ ఆటలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

వల్లూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు ఇంటింటికీ తిరిగి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి ఆసక్తి గల వారిని ఇందులో పాల్గొనేలా చూడాలన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి సచివాలయాల్లో క్రీడాకారుల పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు. డిశంబర్ 15 నుంచి క్రీడలు జరుగుతాయన్నారు. మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎంఈవో 2 విజయ్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కొనిక్ బాండిన చేస్తామన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963 170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నేడు ఉప మండలాధ్యక్ష ఎన్నిక

లింగాల : ఉప మండలాధ్యక్షుడి ఎన్నిక గురువారం నిర్వహించనున్నా మని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపా రు. గతంలో ఎంపీపీ పదవికి ఎం.అమృత రాజీనామా చేయడంతో అప్పటి ఉప మండలాధ్యక్షురాలుగా ఉన్న ఎ.రమాదేవి మండలాధ్యక్షురాలుగా ఎంపికైంది. దీంతో ఉప మండలాధ్యక్షుల పదవి ఖాళీ ఏర్పడింది. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక నిర్వహించనున్నారు. ఎంపీటీసీలు, కోఆప్షన్‌మెంబర్లు హాజరు కావాలన్నారు.

మనోధైర్యమే విజయానికి పునాది



మాట్లాడుతున్న జిలా సమగ్ర శిక్ష పథక అధికారి ప్రభాకర్‌రెడ్డి

వేంపల్లె : ఆత్మ విశ్వాసం, మనో ధైర్యమే విజయానికి పునాదులు అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, డీఈఓ ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పీఓ, డీఈఓలు సందర్శించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. పరీక్షలభయాన్ని పోగొట్టేందుకు ఇలాంటి మోటివేషనల్ క్లాసెస్ ద్వారా మనో ధైర్యం, ఆత్మ విశ్వాసం కలిగిస్తున్నామని, నిజ జీవితంలో విద్యార్థులు రాణించాలంటే మార్కులే ప్రామాణికం కాదని.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేయాలన్నారు. కృషి, తపన, ఆసక్తి ఉంటే సాధించలేనేది లేదని సాధించడానికి కావాల్సిన వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థులు మూడు లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. ఉద్వేగానికి గురికాకుండా ఓర్పు, నేర్పు, సహనంతో ముందుకెళ్లాలన్నారు. ఆత్మవిశ్వాసం, మనోధైర్యంతో చేసే పని మీద నమ్మకంతో, ధైర్యంతో ప్రయత్నం చేసినప్పుడే ఫలితాలు మెండుగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు సంగమేశ్వర రెడ్డి, అమరనాథరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు పంట రుణాలు

వేముల : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ద్వారా అర్హులైన రైతులకు విరివిగా పంట రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఆ బ్యాంక్ రీజినల్ మేనేజర్ జి.పురుషోత్తమరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఏపీజీ బ్యాంక్‌లో రికార్డులను పరిశీలించి మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులకు పాడి పశువుల పెంపకానికి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కిసాన్ వాహనం కింద బైకులు, కార్లు కొనుగోలుకు రుణాలు ఇస్తున్నామన్నారు. ఇరిగేషన్ కింద పొలాల్లో పైపులైన్, ఇతరత్రా అభివృద్ధి పనులకు రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. విదేశాలలో ఉన్నత చదువులు చదువుకునే వారికి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తామన్నారు. ప్రగతి కుబేర్ 444 పథకం ద్వారా అన్ని బ్యాంకుల కంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రతి బ్యాంక్‌లో రుణ మేళాలు నిర్వహించి రైతులు ట్రాక్టర్ల కొనుగోలుకు రుణాలు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఏపీజీబీలో 19,975 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని డిసెంబర్ నాటికి 21,940 కోట్ల డిపాజిట్లు సేకరించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు ఏపీజీబీ ద్వారా అన్ని రకాల రుణాలు కలుపుకుని 23,491 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంక్ సిబ్బందికి సూచించామన్నారు. సీనియర్ మేనేజర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

చెన్నూరు : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాలను కూడా అభివృద్ధిపరచి ప్రజలకు మె రుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 12 మందికి కంటి చి కిత్స నిమిత్తం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా ఆసుపత్రులకు పంపుతున్నామన్నారు. ఇక్కడ ఓపీతోపాటు, ప్రతి సోమవారం చర్మవ్యాధు ల డాక్టర్, జనరల్ మెడికల్ డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందు బాటులో ఉంటాయని మండల ప్రజలు పీ హెచ్‌సీ వైద్య సేవలు ఉపయోగించుకోవాలన్నారు. డాక్టర్ వంశీకష్ణ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యంశర్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ఎర్రగుంట్ల : విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలతో పాటు భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం విజయవాడలోని విద్యుత్ సౌధలో ఉన్నతాధికారులను ఆయన కలిసి మాట్లాడారు. ఆర్టీపీపీలోని 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ రావడానికి భూ నిర్వాసితులు భూములు ఇచ్చారని వారి సమస్యలను అలాగే కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీపీపీలోని పలు యూనియన్ నేతలు తదితర నాయకులు పాల్గొన్నారు.